

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం| 11 జూలై 2025

పేజీలు 8






## రోడ్డు ప్రమాదంలో

- ఆరుగురికి గాయాలు
- విహారయాత్రకు వెళ్లి వస్తూ మృత్యువాత..

# నలుగురు మృతి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఆరుగురికి గాయాలయ్యాయని ఎస్సై సునీల్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా మైదు కూరు చెందిన కమల్ బాషా, మున్నా, గులాబ్, ఖాదర్ వలీ, నబియా మున్నా హైదరాబాద్‌కు విహారయాత్రకు వెళ్లారు. హైదరాబాద్ నుండి మైదుకూరుకు తిరుగు ప్రయాణంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ వద్దనున్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద జాతీయ

మిగతా 2లో







సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలిస్తున్న పోలీసులు

- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండబోతున్నాయి
- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని వారికి ఇష్టంలేని విషయంలో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకుని పాఠశాలల్లో తమ పిల్లల చదువు, వ్యవహారం ఏవిధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని తద్వారా పిల్లలకు కావాల్సిన సహకారం అందించాలని కోరారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా ఖాళీగా ఉన్న

మిగతా 2లో

# విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

# మూడు గేట్ల నుండి కొనసాగుతున్న నీటి విడుదల

- ఇన్ ఫ్లో 1,63,843
- అవుట్ ఫ్లో 1,48,747

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో డ్యాం నీటిమట్టం 882.80 అడుగులకు చేరింది. జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా

మిగతా 2లో



డ్యామ్ మూడు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

## వెల్దుర్తిలో ఘనంగా

# మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్

- పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడతాం..
- విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి..
- జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి..
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్,అధికారులు

## విద్యతోనే విద్యార్థులకు

# ఉజ్వల భవిష్యత్తు

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**వెలుగోడు,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్ఎం మాలిక్ బాష అధ్యక్షతన గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ - టీచర్స్ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం విద్యావ్యవస్థలో ఒక మార్పుకు మొదటి అడుగని అన్నారు.

మిగతా 6లో



విద్యార్థినీలతో భోజనం చేస్తున్న కలెక్టర్‌రాజకుమారి గణియా

## అత్యాచారం కేసులో

# ముద్దాయికి జైలుశిక్ష

- 20 ఏళ్లు జైలు శిక్ష, జరిమాన



పోలీసుల అదుపులో ముద్దాయి చిన్న ఎల్లయ్య

**చాగలమర్రి,కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో కర్నూలు జిల్లా సెషన్స్ ఫోక్సో కోర్టు జడ్జి గురువారం ముద్దాయి చిన్న ఎల్లయ్యకు 20ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేలు జరిమానా విధించారు. వివరాల మేరకు 2021లో నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం ముత్యాల పాడు గ్రామానికి చెందిన చిన్న ఎల్లయ్య అదే

మిగతా 2లో

సూర్య



# విద్యా భవిష్యత్తును నిర్ణయిస్తుంది

(మొదటి పేజి తరువాయి)

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశ్యంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు, షూ అందిస్తున్నారన్నారు. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద 97శాతం తల్లుల ఖాతాల్లో నగదు విజయవంతంగా జమచేయడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో గతేడాది 920మంది విద్యార్థులు ఉండగా కూటమి ప్రభుత్వం చర్యల వలన ఈ ఏడాది దాదాపు 1150మందికి చేరిందని ఇంకా అడ్మిషన్స్ కావాలని కోరుతున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు గట్టి పోటీని ఇచ్చేలాగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పిల్లలు చేసిన నృత్యరూపకం అందరిని ఆకర్షించింది. ఈ సందర్భంగా మంత్రి తైక్వాండో పోటీల్లో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం, సమాజంపై బాధ్యత వహించడానికి మొక్కలను పంపిణీ చేసి వారు ఇంటి దగ్గర మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ మౌనికరెడ్డి, ఎంఈఓలు సునీత, ఓంకార్ యాదవ్, హెడ్మాస్టర్ ప్రసాద్, విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్ టీచర్స్ మెగా ఆత్మీయ సమ్మేళనం



ఎన్‌సిసి విద్యార్థులతో మంత్రి టీజీ భరత్

2.0లో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఇదే కాలేజీలో నేను నా సోదరి ఇంటర్మీడియట్ పూర్తి చేశామని తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలకు తాగునీటి కొరకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను, గ్రౌండ్ లెవెలింగ్ చేయించాలని మరియు ఇతర సమస్యలను వివరించగా మంత్రి సమాధానమిస్తూ కర్నూలు మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కర్నూలు పాఠశాలలకు అవసరమైన పనుల నిమత్తం రూ.7కోట్లు ఖర్చు ఉంటుందని అంచనాకు రావడం జరిగిందని కావున ఆ సమస్యలు తీర్చే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మావతి, లెక్చరర్ రెహమాన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం చదువుల పండుగ మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి లోకేష్ సూచనతో నంద్యాల నియోజకవర్గంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రి నారా లోకేష్ ఆలోచించి కార్పొరేషన్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చారని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో నివేదికలు సైతం అంద జేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత విద్యారంగ పురోగతికి మూల స్థంభమని పేర్కొన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విడుదల చేసి పంపిణీ చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రం అందించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినులతో కలిసి మంత్రి ఫరూక్ సహపంక్తి భోజనం చేశారు.




# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

(మొదటి పేజి తరువాయి)







రహదారిపై గురువారంతెల్లవారుజామున 4:30గంటల సమయంలో ఏపీ04 ఏ.ఎం 8882 అనునెంబర్‌గలస్కార్పియో వాహనం డ్రైవర్ శ్రీహరి వాహనంను అతివేగముగా నడుపుతూ ముందుగా వెళుతున్న మిడుతూరు మండలం పీర్సాబ్ పేట గ్రామానికి చెందిన ఇంతియాజ్ భాష ఏపీ 39 టి క్యూ 8611 నెంబర్ గల ట్రాక్టర్కు ఎటువంటి సిగ్నల్ లైట్ లేని బండల లోడు ట్రాక్టర్ ను స్కార్పియో వాహనం వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో షేక్ కమల్ భాష (50) పటాన్ మణ్ణి(35)లు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ షేక్ నదీ యా (3),మాబు చాన్ (40)మృతి చెందారని మిగిలిన ఆరుగురుకు తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి కర్నూల్ డిఎస్పి బాపు ప్రసాద్, రూరల్ సీఐచంద్రబాబునాయుడు,ఓర్వకల్లు ఎస్సైసునీల్ కుమార్ చేరుకొని పరిశీలించారు. ఈ ఘటనపై షేక్ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్కార్పియో డ్రైవర్ శ్రీహరి పైన, ట్రాక్టర్ డ్రైవర్ ఇంతియాజ్ భాష లపై కేసు నమోదు చేసుకుని ధర్యప్తు చేస్తున్నామని తెలిపారు.

# మూడు గేట్ల నుండి కొనసాగుతున్న నీటి విడుదల

(మొదటి పేజి తరువాయి)

శ్రీశైల జలాశయానికి 1,60,843 క్యూసెక్కుల వరద నీరొచ్చి చేరుతోంది.మూడు గేట్ల ద్వారా 81,195క్యూసెక్కులు,కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67,552 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది.గడచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 17.325 మిలియన్ యూనిట్లు, తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 17.117 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.ఇందుకుగాను జలాశయం నుంచి 66,940 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు. కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ప్రస్తుతం జలాశయంలో 203.4290 టీఎంసీల నీరు నిల్వగా వుంది.వస్తున్న వరద కారణంగా రాత్రివేళ ఏ సమయంలోనైనా మరొక గేటు ఎత్తి మొత్తం నాలుగు గేట్ల ద్వారా అధికారులు నీటి విడుదల చేయనున్నారు.

# అత్యాచారం కేసులో ముద్దాయికి జైలుశిక్ష

(మొదటి పేజి తరువాయి)

చెందిన చిన్న ఎల్లయ్య అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాద మేరకు అప్పట్లో ఎస్ఐ మారుతి కేసు నమోదు చేసి సాక్ష్యాధారాలను కోర్టులో హాజరు పరచగా అప్పటి డిఎస్పీ రాజేంద్ర ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా తదనంతరం దర్యాప్తు కొనసాగించి 15మంది సాక్షులతో చార్జ్‌షీట్ దాఖలు చేసి ఫోక్సో కోర్టులో ఫైల్ చేయడం జరిగింది. బాలిక తరుపున పిపి సివి శ్రీనివాసులు తన వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో ఫోక్సో కోర్టు జడ్జి ముద్దాయి చిన్న ఎల్లయ్యకు 20ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. సాక్ష్యాధారాలను కోర్టుకు అందించి ముద్దాయికి శిక్ష పడే విధంగా చేసిన చాగలమర్రి ఎస్ఐ సురేష్, కోర్టు కానిస్టేబుల్ ఈశ్వరయ్యలను నంద్యాలజిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు.

# వెల్దుర్తిలో ఘనంగా మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్

**వెల్దుర్తి , వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల,పాఠశాలల మధ్య బంధాన్ని బలో పేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహిస్తోందని జిల్లా కలె క్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించినమెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలోజిల్లా కలెక్టర్‌ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి,జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగేవిద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు కష్టపడిచదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవి తంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి,




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరాగా నిలవాలనివిద్యార్థినీ,విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులుపాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు.ఈ స్కూల్‌లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. పాఠశాలలో ఉన్న సమస్యలనుఒకనెలలోపుపరిష్కరిస్తామనికలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. ఈ రోజు ఎంతమంది హాజరు అయ్యారు.ఎన్ని సెక్షన్‌లు



వంట గదిని వండిన ఆహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఉన్నాయి, ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్‌ను ఆదేశించారు.ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున, బీసీ సంక్షేమ గృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ సంక్షేమవసతి గృహంకావాలని, నీటి సమస్యనుపరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారాని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్‌తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లోరికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పోలీస్ అధికారులు గంజాయి, డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజిం గ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్, కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బాలుర జడ్పీహెచ్ఎస్ స్కూల్, మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూర్బా గురుకుల పాఠశాల, మరియు మండలంలోని ఎంపీపీ పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, మాజీ ఎంపీపీ ఎల్ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, జడ్పిటిసి దాది పోగుసుంకన్న, టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, బొమ్మన రమాకాంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఐజయ్య, ఎంఈఓ ఇందిర, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీచైర్మన్ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న పాలకవీటి విజయకుమార్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని పంచలింగాల గ్రామంలోని ఏపి రెసిడెన్షియల్ మైనార్టీ బాలికల పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, తల్లిదండ్రులతో పాటు పలువురు నాయకులు, స్కూల్ బోర్డు మెంబర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల చదువు పై ఆరాతీయాలి

**– సెట్కూరు సిఈఓ వేణుగోపాల్**



మాట్లాడుతున్న సెట్కూరు సిఈఓ వేణుగోపాల్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల చదువులపై ఆరాతీసి హోంవర్క్ పూర్తి చేయడంలో సూచనలు ఇవ్వాలని సెట్కూరు సిఈఓ వేణుగోపాల్ అన్నారు. గురువారం కల్లూరు మండలం ఎ.గోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా సెట్కూరు సిఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులకు సాన్నిహిత్యం ఏర్పడి వారి వారి విద్యార్థుల అభ్యాసం, ప్రవర్తన, ప్రగతి వంటి విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాఠశాలల అభివృద్ధికి, మెరుగైన ఫలితాల కోసం తల్లిదండ్రుల నుంచి పూర్వ విద్యార్థుల నుంచి సూచనలు స్వీకరించి పరిష్కరించడానికి వీలుకలుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల హెచ్‌ఎం గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ విద్యాసంస్థల చైర్మెన్ దీక్షిత్‌కు సన్మానం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్‌లో భారతదేశం తరుపున బ్రిటన్ పార్లమెంట్‌లో అవార్డు అందుకున్న సర్వేపల్లి విద్యాసంస్థల చైర్మన్ శేశన్న తనయుడు దీక్షిత్‌కు గురువారం విద్యార్థి సంఘాల నాయకులు సన్మానించారు. ఈ సందర్బంగా విద్యార్థి సంఘాల నాయకులు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, ఏపి ఎస్ వైఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ రాఘవేంద్రలు మాట్లాడుతూ జిల్లా నుంచి బ్రిటన్ పార్లమెంట్‌లో అవార్డు తీసుకోవడం గర్వకారణం అని అన్నారు.



దీక్షిత్‌ను సన్మానించిన దృశ్యం

## బంగారు భవిష్యత్తుకు బడివైపు ఒక అడుగు

- 25 ఏళ్ల కష్టపడితే మిగతా జీవితం హ్యాపీ
- ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకోవాలి
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల హితబోధలు
- విద్యార్థులను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే మా లక్ష్యం : ప్రిన్సిపల్



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయుల ఆదేశాల మేరకు గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల తో ఆత్మీయ సమావేశాన్ని ప్రిన్సిపల్ మాధవి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బడివైపు ఒక అడుగు అనే నినాదంతో ఉపాధ్యాయుల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ముందడుగు వేయాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనను అనునిత్యం అనుసరిస్తూ వారికి తప్పు ఒప్పులను చెబుతూ సరిచేస్తూ ఉండాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు మొబైల్ ఫోన్లను, టీవీ ఎక్కువ సేపు చూసే అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్‌ను ఎంచుకుని ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు అహర్నిషలు కష్టపడాలన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే చిన్నతనం నుండి 25 సం॥ల వరకు కష్టపడితే మిగతా జీవితం అంతా ఆనందంగా జీవనం సాగించవచ్చన్నారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయలు విద్యార్థులకు చెప్పే పాఠాలపై ఆరాతీస్తూ క్రాస్ చెక్ చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సలహా, సూచనలు కూడా తప్పకుండా పాటిస్తామని తలలెఇయజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ డీన్ మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఇంట్లో చోరీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బాలాజీ నగర్‌లో నివాసముంటున్న డాక్టర్ అఫ్రి న్ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. తాలుక పోలీసులు తెలిపిన వివ రాల మేరకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అఫ్రిన్ బుధవారం కుటుంబ సమేతంగా నంద్యాలలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి ఇంటికొచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగిందిన గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బీరువాలో ఉన్న అరకిలో వెండి, రూ.4వేలు నగదు దోచుకెళ్లినట్లు అఫ్రిన్ ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలుక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి



బుగ్గరాముడికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్– టీచర్ మీటింగ్‌కు నంద్యాలలోని నందమూరినగర్ 38వ వార్డు పురపాలక ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో హెచ్‌ఎం జానీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బుగ్గరాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బుగ్గరాముడికి శాలువతో, పుష్పగుచ్ఛం అందించి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే పాఠశాలలో మంచి క్రమ శిక్షణ, నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని అన్నారు. మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జానీ, పాఠశాల ఉపాధ్యాయులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్‌బాబు, విద్యా కమిటీ చైర్మన్ పర్వీన్, షేక్షావలి, హిమమ్ హుసేన్, చిన్న రాముడు, ఉజార్‌బాష, విజయ్, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గురువులను దైవంగా భావించి వారు చెప్పే పాఠాలు శ్రద్ధ విని బాగా చదువుకుంటు భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకున్నవారవుతారని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో చిన్న మద్దిలేటి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, కస్తూరిబా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ యశోదలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో జులై 10వ తేదీన నిర్వహించమని మెగా పేరెంట్స్ – టీచర్స్ 2.0 వేడుకలను జూపాడుబంగ్లా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, స్కూల్ కమిటీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులకు ఆడవారికి ముగ్గుల పోటీలు, మగవారికి తాడు లాగుడు పందెంలు నిర్వహించి గెలుపొందిన వారికి వారి పిల్లల సమక్షంలో బహుమతుల ప్రధానోత్స వం ఆయా పాఠశాలల హెచ్‌ఎంల ఆధ్వర్యంలో నిర్వహించారు. పారుమంచాల గ్రామంలో విద్యా కమిటీ చైర్మన్ కరీముల్లా, తూడుచెర్ల గ్రామంలో రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అహమ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. పోతులపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, టీడీపీ నాయకులు శివానందరెడ్డిలు మెగా పేరెంట్స్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేశారు. అదే మాదిరిగా అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు మెగా పేరెంట్స్– టీచర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



విద్యార్థులతో సహపక్తి భోజనం చేస్తున్న దృశ్యం

## చదువుతోనే బంగారు భవిష్యత్తు

**– త్రాగునీటి కై రూ.20 వేలు విరాళం – టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి**



విద్యార్థులతో కలిసి భోంజేస్తున్న తెలుగుదేశం నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** పిల్లలను తల్లిదండ్రులు చదివించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కస్తూరిభా పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజురయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాల, కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా సమాజంలో గౌరవం లభించాలంటే చదువుతోనే సాధ్యం అన్నారు. ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలంటే చదువు అనే ఆయుధాన్ని వినియోగించుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పంపిణీచేయడం జరిగిందని ఆ డబ్బులను పిల్లల చదువుకే వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు ఉండాలన్నారు. అలాగే కస్తూరిభా పాఠశాలలో ప్రిన్సిపాల్ శాభన్‌అజ్విన్ విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన వెంటనే స్పందించి 20వేల రూపాయలను తాగునీటికై విరాళం అందజేశారు. దీనితో ఉపాధ్యాయరాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భరద్వాజ్‌శెట్టి, మహదేవ, పంపాపతి, నాడుగేని వీరారెడ్డి, మారెప్ప, జంపాపురం కృష్ణారెడ్డి చిన్నభూంపల్లి నరసింహులు, సాతనూరు ఉల్లిగయ్య, ఎంపిటిసి రాజు, సల్మాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉచిత శిక్షణ



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** మహిళల్లో ఉపాధి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉచిత కుట్టు, కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి అన్నారు. గురువారం రెవెన్యూ కాలనీలోని విహె చ్‌పి కార్యాలయంలో శ్రీ భరతమాత ఉచిత కుట్టు, గుణంపల్లి నారాయణమ్మ ఉచిత కంప్యూ టర్ శిక్షణ కేంద్రంలో ప్రశంసా పత్రము, వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా టిసి మద్దిలేటి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సునీత కుట్టు శిక్షణ కేంద్రం, కుమారి సంఘవి కంప్యూటర్ శిక్షణ కేంద్రం మహిళలకు ఉపాధి కలిగించాలని ఉచిత శిక్షణ ఇస్తుందన్నారు. మహిళలకు ఉపాధి కలిగించే నైపుణ్యాన్ని పెంపొందిస్తూ వారి కాళ్ల మీద వారు నిలబడే శిక్షణ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. సందడి మహేష్, దక్షిణాంధ్ర ప్రాంత ట్రెజరర్, ఈపూరి నాగరాజు, జిల్లా కార్య దర్శి గురు మూర్తి, ప్రాంత సేవా కన్వీనర్, ఈపూరి లక్ష్మీ ప్రాంత దుర్గా వాహిని కన్వీనర్, నీలి నరసింహ కర్నూలు విభాగ్ విశేష సంపర్క కన్వీనర్, రమేష్ జిల్లా సేవా కన్వీనర్, శేఖర్ గుప్తా, జిల్లా సహా సేవా కన్వీనర్ ఉపేంద్ర నాయక్ పాల్గొన్నారు.

11 సీట్లకు పరిమితం చేసినా ..

# వైసీపీ నేతలు మారలేదు : మంత్రి టీజీ భరత్



**కర్నూలు,మేజర్ న్యూస్ :** ప్రజలు 11 సీట్లకు పరిమి తం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేద ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్‌లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాల నపై ప్రజలు పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్క డాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామ న్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ ఉం టుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే.. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలం దరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతు న్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యల ను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేప ర్‌లో,ఛానెల్‌లో వార్తలు రాస్తున్నారని మండిప డ్డారు. సాక్షి పేపర్‌ను, ఛానెల్‌ను బ్యాన్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇం ఛార్జ్‌లు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తల్లిదండ్రులకు ఆహ్వానం




ఆత్మీయ సమావేశంలో మంత్రి బి.సి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జులై 10న జరిగే మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలుకుతూ కలెక్టర్ రాజకుమారి వెబెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారులకు మండల పరిషత్అధికారులకు మెగా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి అబ్దుల్ కలాం, ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బి.సి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జెడ్‌పిహెచ్ స్కూల్‌లో మినరల్ వాటర్‌ప్లాంట్ సరిగా పనిచేయకపోవడంతో తన సొంత నిధులతో మినరల్ ప్లాంట్‌ను రిపేరి చేయిస్తానని లేకపోతే కొత్తదైనా ఏర్పాటు చేపిస్తానని తెలిపారు. విద్యార్థినులకు బాత్రూం సౌకర్యం కల్పించాలని , విద్యార్థులకు భోజన డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, మరికొంత మంది తల్లికి వందనం డబ్బులు అకౌంటులో జమ కాలేదని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకొని పిల్లలకు తల్లికి వందనం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# నేత్ర వైద్యం కోసం సదా మీ సేవలో ఉంటాం

- దీర్ఘకాలిక రోగాలు అదుపులో ఉండాలి
- అధునాతన పరికరాలతో నేత్ర వైద్యం
- ప్రైవేట్ ఆసుపత్రి కంటే మెరుగైన వైద్యం
- ఇతర రాష్ట్రాలు, జిల్లాల ప్రజలకు వైద్యం
- ప్రభుత్వ కంటి వైద్యశాల సూపరింటెండెంట్ పి.వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న కంటి వైద్యశాల సూపరింటెండెంట్ పి వెంకటేశ్వర్లు



కంటి వైద్యం కొరకు అడ్మిట్‌లో ఉన్న రోగులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి వైద్యశాల నాలుగు యూనిట్ల చీఫ్ వైద్యులతో అధునాతన పరికరాలతో నేత్ర వైద్య సేవలను అందించ డం కోసం సదా మీ సేవలో ఉంటామని, ప్రజలకు నేత్ర కంటి వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ పి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు ఇతర రాష్ట్రాల, జిల్లాల ప్రజలు కూడా నేత్ర వైద్య సేవల కొరకు వస్తున్నారన్నారు. మనకు అతి దగ్గరలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు, బ్రతుకు తెరువు నిమిత్తం కర్నూలు జిల్లాకి వచ్చిన బీహార్ ప్రజలు ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కంటి సమస్యతో వస్తే వారి ఆరోగ్యరీత్య ఎటువంటి దీర్ఘకాలిక రోగాలు లేకపోతే వారి పరిస్థితిని బట్టి వైద్యం అందిస్తామన్నారు. కచ్చితంగా ఆపరేషన్ చేయాల్సి వస్తే వారికి అన్ని రోగాల పరిస్థితులను అవగాహన చేసుకుని అనంతరం అడ్మిట్ చేసుకుని నేత్రవైద్యం చేస్తామన్నారు. చాలామంది అమాయక ప్రజలు నేత్రాలలో సమస్య ఉందని గ్రహించి తొందరపడి కంటి సమస్యను పరిష్కరించుకోవడానికి నాణ్యమైన వైద్యం కొరకు వస్తారని, వారి దీర్ఘకాలిక రోగాలపై అవగాహన లేక సుదూర ప్రయాణం చేసి కంటి నేత్ర వైద్యశాలకు వస్తుంటారన్నారు. కంటి సమస్య ప్రబావం ఎక్కువగా ఉందని తెలుసుకున్న తర్వాత ఆపరేషన్ కచ్చితంగా చేయాల్సి వస్తే ఆ పేషెంట్లకు షుగర్, బిపి, మొలలు, టీవీ పుండ్లు ఇతరిత్ర సమస్యలు చివరకు గోరుచుట్టు ఉన్న నేత్రాల ఆపరేషన్ చేయకూడదని ఒకవేళ చేసినా ప్రయోజనం ఉండదని తెలిపారు. ఇంకొంత మందికి అంతర్గతంగా ఉన్న ఆరోగ్య సమస్యల ఆధారంగా వైద్యం అందించాల్సి వస్తుందన్నారు. ఇలాంటి సమస్యలతో ఉండి వైద్యం చేసుకుంటే సమస్య ఇంకాస్త ఎక్కువై పూర్తిగా అంధకారంలోకి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. కనుక కంటి వైద్యం కోసం వచ్చే ప్రజలు వారి దీర్ఘకాలిక రోగాలను అదుపులో ఉంచుకొని వస్తే తగిన వైద్యం వెంటనే అందుతుందన్నారు. చాలామంది పేషెంట్లు వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని చూసుకోకుండ కంటి వైద్యశాలకు వచ్చి మాకు ఆపరేషన్లు చేయకుండ రెండు మూడుసార్లు వెనక్కి పంపుతున్నారని అపోహ పడుతుంటారని దానికి కారణం మీ ఆరోగ్య పరిస్థితులేనని మీరు సుదూర ప్రాంతాల నుండి వచ్చేటప్పుడు మీ దీర్ఘకాలిక రోగాలు అదుపులో ఉన్నాయా లేదా తెలుసుకుని పరీక్ష చేసుకున్న తర్వాతే కర్నూలు ప్రభుత్వ కంటి వైద్యశాలకు రావాలని తెలిపారు. అన్ని జాగ్రత్తలు పాటించి కంటి ఆపరేషన్ల కొరకు మా దగ్గరకు వస్తే సదా మీసేవకు అందుబాటులో ఉండి నేత్ర వైద్య సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలకు కంటి వైద్య సేవలు అందించడంలో ఏ ఉద్యోగి అయినా నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంజుమన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు



మాట్లాడుతున్న అబ్దుల్ ఖుద్దూస్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** అంజుమన్‌కు దరఖాస్తులు చేసుకున్న ముస్లిం మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేయనున్నట్లు అంజుమన్ సంస్థ అధ్యక్షుడు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణులైన పేద ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులు స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకొన్న వారికి 13వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు అంజుమన్ షాధీఖానాలో ఒక్కొక్కరికి రూ.3 వేలు పంపిణీ చేయన్నుట్లు తెలిపారు. విద్యార్థులు నంద్యాల పట్టణ మున్సిపల్ పరిధిలో నివసించే ముస్లిం మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. జులై 13వ తేదీ అంజుమన్ షాధీ ఖానాలో హాజరై స్కాలర్ షిప్‌లు స్వీకరించాల్సిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## పిల్లల ప్రవర్తన పై శ్రద్ధ చూపాలి




విద్యార్థులకు బట్టలను పంపిణీ చేస్తున్న స్కూలు కమిటీ చైర్మన్, కౌన్సిలర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ చూపాలని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పేర్కొన్నారు. గురువారం అమరావతినగర్ 35వ వార్డులో హైస్కూలు, చిన్మయ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు నవజ్యోతి అధ్యక్షతన పిల్లల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్కూలు కమిటీ చైర్మన్ గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, పిల్లల చదువుపై, బంగారు పిల్లల బంగారు భవిష్యత్తు కల్పించడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. మొక్కలను నాటించడమేకాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కూలు పిల్లలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెల్లాల మధుసూదన శర్మ, నూర్జహాన్, పరుశురాం, ఉపాధ్యాయులు విజయభాస్కర్, ప్రసన్నకుమారి, సుభాన్, రమేష్ నాయక్, నాగార్జున, నరసింహులు, విజయమోహన్, మౌనిక, శ్రీకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం – టీడీపీ ఇంఛార్జ్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఇంచార్జ్ రాఘువేంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పెన్షన్లు గ్యాస్ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకొని కరపత్రాలను పంపిణీ చేశారు. తల్లికి వందనం పెన్షన్లు, గ్యాస్‌పథకాలు అందాయలేదని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, చంద్ర, లక్ష్మన్న, సుంకేశ్వరి, గ్రామ నాయకులు బీరప్ప, రంగన్న, పూజారి నరసప్ప, రోగప్ప, కుమ్మరి వీరేష్, అబ్బిలి బీరప్ప, అయ్యప్ప, చలాపతి, మల్లయ్య, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసేటప్పుడు నియమాలు ఖచ్చితంగా పాటించాలి




మాట్లాడుతున్న ఎలక్షన్ డీటీ మధు సుధాకర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో వయస్సు, అర్హత కలిగి కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి వచ్చిన వారికి భారత ఎలక్షన్ కమీషన్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని నందికోట్కూరు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు సుధాకర్ అన్నారు. జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఒక్క రోజు బూత్ లెవెల్ ఆఫీసర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షణ అధికారిగా ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు సుధాకర్ హాజరై కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఏలాంటి నియమాలు పాటించాలి, అర్హతలను వారికి వివరించారు. కొత్తగా ఓటు నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, ఎలక్షన్ అధికారి కళావతి, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# కప్పట్రాళ్లలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లు ఆవిష్కరణ

- పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి
- ఈగల్ ఐజి ఆకె.రవికృష్ణ, ఎస్పీ విక్రాంత్ పాటిల్


ప్రతిజ్ఞ చేస్తున్న ఆకె రవికృష్ణ, విక్రాంత్ పాటిల్, ప్రజలు


కలెక్టర్‌కు పూలమొక్కను అందచేస్తున్న ఈగల్ ఐజి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పిల్లల భవిష్యత్తుపై ప్రతిఒక్క తల్లిదండ్రులు లోచించాలని ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు అన్నారు. గురువారం దేవనకొండ మండలం కప్రటాళ్ల గ్రామంలో మెగా టీచర్స్ పేరెంట్స్ 2.0 విద్యార్థుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు హాజరై డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిరహిత సమాజమే లక్ష్యంగా సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదామని అన్నారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ల గ్రామం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలంటే పిల్లలతోనే సాధ్యమన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా గురువారం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్లను విడుదల చేయడం జరిగిందన్నారు. యువత డ్రగ్స్ బారిన పడి తప్పుదోవ పడకూడదన్నారు. కప్పటాళ్ల విద్యార్థులు పదిలో వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. ఆకె రవికృష్ణ తండ్రి ఆకె పళ్లంరాజు జ్ఞాపకార్థం గతేడాది 9, 10వ తరగతుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు పోత్సాహకాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం గ్రామ ప్రజలు, విద్యార్థులతో డ్రగ్స్‌ను మేము వాడము అని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అలాగే గ్రామ, మండల రైతులకు నవ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ కర్నూలులోని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పూలమొక్కను అందచేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, ఏఓ అక్బర్ బాషా, ఈగల్ టీం ఎస్ఐ సుజన్ కుమార్, గ్రామస్తులు మల్లికార్జున, మధు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వృషణాలూ ఒకవైపు

**– మిలియన్ మందిలో ఒకరికే వచ్చే అత్యంత అరుదైన సమస్య**

**– ఐదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స**



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సాధారణంగా అబ్బాయిల్లో ఎవరికైనా వృషణాలు రెండూ రెండువైపులా ఉంటాయి. కానీ ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 5ఏళ్ల బాలుడికి మాత్రం అలాకాకుండ రెండు ఒకవైపు ఉన్నాయి. ఒక మిలియన్ మందిలో ఒకరికి మాత్రమే వచ్చే ఈ అత్యంత అరుదైన సమస్య. అయితే అతడికి కుడి వైపు వృషణం విపరీతంగా వాచిపోయి, ఎర్రగా అయ్యి బాగా నొప్పి వచ్చింది దాంతో అతడి తల్లిదండ్రులు వెంటనే కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అతడి సమస్య ఏంటన్నది గుర్తించి, శస్త్ర చికిత్స చేసి నయం చేసిన కిమ్స్ కడల్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటల్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ వి సాయి ప్రసూన ఇందుకు సంబంధించి వివరాలు తెలిపారు. ఐదేళ్ల బాలుడి పరిస్థితి అత్యంత సక్లిష్టంగా ఉన్నా అత్యంత జాగ్రత్తగా ఒక వృషణాన్ని, దానికి ఉండే రక్తనాళాలు, వాస్ డిఫెరెన్స్ విడిగా చేసి ఎడమ వృషణం ఎడమవైపు వృషణంలో మరియు కుడి వృషణం కుడివైపు వృషణంలో పెట్టడం జరిగిందన్నారు. ఇవి సాధారణంగా అడ్డుకున్న హెర్నియాగా కనిపిస్తాయని స్కానింగ్‌లో కూడా ఒక్కోసారి తెలియకపోవచ్చని డాక్టర్ సాయి ప్రసూన వివరించారు.

# గురువే ప్రథమ దైవం

## – ఎంపి నాగరాజు


మాట్లాడుతున్న ఎంపి నాగరాజు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** ప్రపంచంలో గురువు లేనిదే ఏ ఒక్కనూ అభివృద్ధి చెందలేదని కాబట్టి ప్రతి ఒక్కరికీ గురువే ప్రథమ ధైవమని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు.గురువారం దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగులో బస్తిపాటి నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను కూడ విధ్యను అభ్యనుద్దేశించి మీ లాంటి విధ్యార్థులకు విధ్యాబోధనలు చెప్పానని అయితే ప్రస్తుతానికి జిల్లా ఎంపిగా అవకాశం రావడం జరిగిందన్నారు.కానీ మనం ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే నియమాలను మన ఉపాధ్యాయులు చిన్న తనంలోనే పాఠ్యాంశాలు చెప్పిన విషయాలను మరచిపోకూడదన్నారు.పాఠశాల,కళాశాలలో ఏమైన సదుపాయాలు, మరియు విధ్యార్థుల చదువులకు సంబంధించిన విషయాలను చర్చించుకొని పరిష్కరించేందుకే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్నంగా ఈ పేరెంట్స్ టీచర్స మీటింగు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఛైర్మన్ పూల నాగరాజు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# "గురువు"కు వందనం అక్షర రూపంలో కేపీజీ విద్యార్థులు


గురువు అక్షర రూపంలో కేపీజీ విద్యార్థులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లో కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు రఫీ సహకారం తో విద్యార్థులు గురువు అక్షర క్రమంలో కూర్చుని వందనం వందనం గురువుకు వందనం, గురుదేవోభవ, ఆచార్యదేవోభవ, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో గురువుభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ ని యోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లా డుతూ జ్ఞాన దాత గురువు స్ఫూర్తిదాత నేటి సమాజం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

- సాయినామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
- బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బుడ్డా
- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- కన్నుల పండువగా సాయిబాబా రథోత్సవం


గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీసాయిబాబా దేవాలయంలో స్వస్తి శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని సాయిబాబా ఆలయాన్ని ప్రత్యేకంగా పూలు, విద్యుదీపాలతో అలంకరించారు. శ్రీసాయినాథుడు ప్రత్యేకంగా అలంకరణలో భక్తులు దర్శనమిచ్చాడు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని చేరుకోని బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ దైవం, అభయ ప్రదాత శ్రీశ్రీశ్రీ షిర్డి సాయినాథ గురువరేణ్యులకు ప్రత్యేక పూజులు, శ్రీసాయిసత్య వ్రతము, వైభవంగ అలంకారం , అలంకార పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు కాకడ హారతి, ఉదయం 7.30 గంటల నుండి బాబాకు నవవిధ అభిషేకాలు, పుష్పార్చన, మంగళహారతి,. 10.30 గంటల నుంచి బాబాకు ప్రత్యేక అలంకారం, అలంకార దర్శనం, తీర్థప్రసాదాల వితరణ గావించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణం సాయి నామస్మరణతో మారుమ్రోగింది, ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం అశేష భక్తజనం మధ్య ప్రత్యేక డప్పు వాయిద్యాలు, కోలాటలతో కన్నుల పండుగగా రథోత్సవం సాగింది. సాయిబాబా ఆలయం వద్ద నుంచి రథోత్సవం ప్రారంభమై కెజి రోడ్డు వెంట సాగి ఆర్టిసిబస్టాండ్, గౌడు సెంటర్ మీదుగా తిరిగి ఆలయం చేరుకుంది. ఈ రథోత్సవాన్ని చూసేందుకు కులమతాలకు అతీతంగా రోడ్డపైకి ప్రజలు రావడంతో కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం భక్తాదులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు భక్తులకు భోజనాలను పంపిణీ చేశారు. రాత్రి 9 గంటలకు సాయిబాబాకు సేజ్ హరతి నిర్వహించినటుల శ్రీషిర్డి సాయిబాబా సేవా సమితి, భక్తబృందం తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా గురుపౌర్ణమిని పురస్కరించుకొని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని సాయినాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాను దర్శించుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యేను సాయిబాబా దేవాలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం రథోత్సవాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.

# తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్సీకి,ఎల్ఎల్సీ కాలువలకు నీరు విడుదల

**– పూజలు చేసి నీటిని విడుదల చేసిన బోర్డు ముఖ్య కార్యదర్శి ఒఆర్‌కె రెడ్డి,ఎస్ఈ నారాయణనాయక్**


కాలువలకు విడుదల చేసిన నీరు దృశ్యం


కాలువ గేట్లుకు పూజలు చేస్తున్న బోర్డు అధికారులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** కర్ణాటక విజయనగర (హోస్పేట్) జిల్లా కేంద్రంలో ఉన్న తుంగభద్ర జలాశయం నుండి గురవారం గురుపౌర్ణమి రోజున హెచ్ఎల్సీ,ఎల్ఎల్సీ కాలువలకుతుంగభద్ర బోర్డు అధికారులు 500 క్యూసెక్స్‌ల చోప్పున నీటిని విడుదల చేశారు.బోర్డు ముఖ్య కార్యదర్శి ఒఆర్‌కే రెడ్డి,ఎస్ఈ నారాయణనాయక్,సెక్షన్ అధికారులు,రైతు సంఘం నాయకులు కాలువ గేట్లుకు పూజా కార్యక్రమాలను నిర్వహించి సుచ్ ఆన్ చేసి కాలువలకు నీటిని విడుదల చేశారు.హెచ్ఎల్సీ కాలువ కర్ణాటక,అనంతపురం జిల్లాలో ప్రవహిస్తుంది.ఎల్ఎల్సీ కాలువ కర్ణాటక,కర్నూల్ జిల్లా పశ్చిమ ప్రాంతాల పరధిలో ప్రవహిస్తుంది.గత నెల 27వ తేదిన కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిన నీటి సలహా సమితి సమావేశంలో కర్ణాటక కోటా కింద 500 క్యూసెక్స్‌లు నీటిని విడుదల చేయాలని తీర్మానం చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే.ఆదేవిధంగా ఆంధ్రా కోటాకు కూడా నీటిని విడుదల చేయాలని ఆంధ్రా అధికారులు బోర్డు అధికారులకు ఆన్‌లైన్‌లో ఇండేంట్ పంపించారు.ఆంధ్రా కోటా కింద కూడా 500 క్యూసేక్స్‌ల నీటిని విడుదల చేసినట్లు బోర్డు అధికార వర్గాలు తెలిపారు.ఎల్ఎల్సీ కాలువకు పవర్ కెనాల్ ద్వార నీటిని సరఫరా చేస్తు 0 కిలో మీటర్ గుండ్లకేర ద్వార కాలువకు నీటిని సరఫరా చేస్తారు.కాలువలకు నీటిని విడుదల చేయడంతో రైతన్నలు హర్షించారు.కాలువల కింద ఉన్న పంటలను సాగు చేసుకునే రైతన్నలు నారుమళ్ళు వేసుకునేందకు సిద్దమవుతున్నారు.తుంగభద్ర దిగువ కాలువ పరధిలోని పశ్చిమ ప్రాంతాలలోని లక్షాలాది ఎకరాల భూములకు సాగునీరు వందల సంఖ్యల గ్రామాల . ప్రజలకు తాగునీరు అందుతాయి.ఇదిలా ఉండగా జలాశయం కెపాసిటి 105.788 టీఎంసీల కాగ 75.934 టీఎంసీల నీటి సామర్థ్యం నిల్వ ఉంది.పూర్తి నీటిమట్టం1633 అడుగులకు గాను 1624.83 అడుగుల నీటిమట్టం ఉంది.డ్యాంకు ఇన్‌ఫ్లో 46,955 క్యూసేక్స్‌ల నీరు చేరుతుంది.అవుట్ ఫ్లో 45,492 క్యూసేక్స్‌ల నీరు బయటకు వదిలారు.డ్యాంక్ ఉన్న 33 క్రస్ గెట్లులో 13 గేట్లు ద్వార రెండున్న అడుగుల మేర నీటిని నదికి వదిలారు.కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ఎస్‌డిఒ ప్రసన్నకుమార్,ఎస్ఒ సుధాకర్‌రెడ్డి,హెచ్ఎల్సీ ఎస్ఒ జడెప్ప,వర్క్ఇన్స్‌ఫేక్టర్లు డ్యాంలైన్ జీ.రాఘవేంద్ర,హనుమంతు,రాము,రైతు సంఘం అధ్యక్షుడు పురుషోత్తంగౌడ్,సభ్యులు పాల్గోన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 11 జూలై 2025

# గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్ మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి వేడుకలు పట్టణంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే పట్టణంలోని శ్రీ దత్తసాయిదేవాలయంలోఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలపై సాయి బాబా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ, మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని విజయపథంలో నడిపించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పగడిరాయి ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ గా కే.శ్రీరాములు



**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :**తుగ్గలి మండలం పరిధిలోని పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్గా కే. శ్రీరాములను నియమిస్తూ డిఎం అండ్ హెచ్వో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పరమేష్ నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు ఆరోగ్య కేంద్రానికి సాధారణ బదిలీలో భాగంగాబదిలీకావడం జరిగింది. ఆయన స్థానంలో నంద్యాల జిల్లా మద్దూరు ప్రాథమి క ఆరోగ్య కేంద్రం నుండి కే.శ్రీరాములను పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియ ర్ అసిస్టెంట్గా అధికారులు నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి బి.సి

**సంజామలమేజర్,న్యూస్ః** సంజామల మండలం ఆల్వకొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నేడు ఆల్వకొండ గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నేడు సంజామల మండలం ఆల్వకొండ గ్రామంలో నిర్వహించిన సభలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో అందుతున్న తీరుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు నేడు ఇంటింటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం ఆగష్టు 15 నుండి జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రాయణించే అవకాశం కల్పిస్తున్నాం. గతంలో ఆల్వకొండ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామి మేరకు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ముఖ్యంగా రహదారుల నిర్మాణం, డ్రైన్లు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.



సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి బి.సి

## పిల్లలకు తల్లితండ్రులు ఇచ్చే విలువైన ఆస్థి చదువు మాత్రమే

**-పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్ (ఈ ఓ ఆర్ డి )**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** పిల్లలకు తల్లితండ్రులు ఇచ్చే విలువైన ఆస్థి చదువు మాత్రమే అని కేజీబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్ అన్నారు గురువారం మండలపరిధిలోని అమ్మిరెడ్డినగర్ లోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలోగురువారం రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహించినమెగా పేరెంట్స్ మీటింగ్ ఎస్ ఓ జయామని పాఠశాల చైర్మన్ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఎస్ ఓ జయామని మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలకు అందించగల గొప్ప ఆస్థి చదువే అని ఆమె అన్నారు అనంతరం మండల విద్యాశాఖ అధికారులు కే మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య లు మాట్లాడుతూ తల్లితండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేసేందుకు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసారని వారు అన్నారు తల్లితండ్రులకు విద్యార్థులు గులాబీ పూలతో స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది ఈ కార్యక్రమం లో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, పాఠశాల ఎస్ ఓ జయామని, ఎస్ ఎస్ ఏ కార్యాలయ అధికారి జగన్,మండల విద్యాశాఖ అధికారులు 1,2,మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య పాఠశాల చైర్మన్ నాగమల్లేశ్వరి, వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి ఉపాధ్యాయులు ఉమాదేవి, జ్యోతి, కల్పనదేవి, విజయలక్ష్మి, మౌనిక, లక్ష్మీనరసమ్మ, స్వప్న, వరలక్ష్మి, ఊసేన్ బి, మల్లిబాయ్, శోభా ఝన్సీ రాణి, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.




# టిడిపి ప్రభుత్వంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం..మాజీ జడ్పీ చైర్మెన్ బత్తిన



**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో రాష్టం అభివృద్ధి జరుగుతుందని మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు. గురువారం ఎద్దుల దొడ్డి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రా లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసం నుండి వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ రాష్టం పయనిస్తుందన్నారు. తల్లికి వందనం పథకం,దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు,పింఛన్లు పెంపు, రాష్ట్ర ప్రజల కు త్వరలోనే ఆర్టీసీ బస్సులో మహిళాకు ఉచిత ప్రయాణం,రైతులకు అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి అందిస్తామని వారు పేర్కొన్నారు. ఏడాదిలోని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మారెళ్ల సొసైటీ చైర్మన్ వైవీ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ విజయ్,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,వెంకటస్వామి, శ్రీనివాసులుగౌడ్,బాలన్న, మిద్దె వెంకటేష్, వల్లే వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి కుమార్, తిమ్మప్ప, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ బారినపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని వైపిపీఎం ఉన్నత పాఠశాలలో, పట్టణ శివార్లలో ఉన్న పడకండ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన చదువుల పండగ మెగా పిటిఎం 2.0 పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ పిల్లల చదువుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వచ్చేలాగా చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మఒడి పడేదని. ఇప్పుడు తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వస్తుందని తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారినపడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు ,ఏం చేస్తున్నారు. అన్నదితల్లిదండ్రులు గమనించాలని పిల్లలతో మీరు గడపకుంటే వారికి వేరే ఆలోచనలు వచ్చి చెడు మార్గాన పోతారన్నారు. అనంతరం పాఠశాలల ఉపాధ్యాయ బృందం ఆమెను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు, తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకవతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**– కెజిబివిలో తల్లిదండ్రుల సమావేశానికి హాజరైన బి.సి రాజారెడ్డి**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** క్రమ శిక్షణ పట్టుదలతో విద్యను అభ్యశిస్తూ సాధించలేనిది ఏదీ ఉండదని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.సి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని వారు చదువులో ఎప్పుడూ ముందుండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని వాటి నుండి మంచిని మాత్రమే గ్రహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఇక్కడ చదివిన ఎంతో మంది ఐఎఎస్, ఐపిఎస్ వంటి కొలువులు సంపాదించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీల క్రమశిక్షణ తనకెంతో ఆనందంగా ఉందని ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలపట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారని వారిని అభినందించారు. పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్‌కు వారంరోజుల్లో మరమ్మత్తులు చేస్తానని హామి ఇచ్చారు. పాఠశాల సిబ్బంది బి.సి రాజారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్, ఐఎఫ్ఓ దస్తగిరి రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి.సి రాజారెడ్డి

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

(మొదటిపేజి తరువాయి..)

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, సన్న బియ్యంతో నాణ్యమైనఆహారం, విద్యా మిత్ర కిట్లను అందజేస్తున్నారని అన్నారు. ప్రతి పేద కుటుంబంలో విద్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం ద్వారా వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే ఒక సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, తమ తల్లిదండ్రులు తమ పిల్లలు ఏలా చదువుతున్నారు, ఏమి చేస్తున్నారో అని దృష్టి సారించాలని, విద్యార్థుల సామర్థ్యం గుర్తించి వారికి ఉత్తమ పౌరులుగా తీర్చిద్దాలని అన్నారు. విద్యార్థులు సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే ఓటమి, విజయానికి తొలి మెట్టని అన్నారు. విద్యావంతులైన నేటి యువత ద్వారానే దేశ పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. స్కూల్ నందు ముగ్గుల పోటీలలో 14 మంది పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే ఆటల పోటీలలో పాల్గొన్న 16 మందిలో 8 మందికి బహుమతులు పంపిణీ చేశారు. తల్లికి వందనంపై ఉపన్యాసాన్ని ఒక విద్యార్థి ఇంగ్లీష్‌లో, మరో విద్యార్థి తెలుగులో మాట్లాడారు. వీరికి బహుమతిని అందజేశారు. హైస్కూల్‌కు ఇది వరకు పీఈటీ టీచర్ ఉండేవాడని, ప్రస్తుతం లేదని, కేటాయించాలని స్కూల్ యాజమాన్యం జిల్లా కలెక్టర్‌ను కోరారు. హైస్కూల్‌లో ఉర్దూ సెక్షన్‌తో కలిపి 23 క్లాసులు ఉండగా 3 క్లాసులకు విద్యార్థినీ, విద్యార్థులు కూర్చోవడానికి బెంజీలు ఉన్నాయని, 20 క్లాస్‌లకు బెంచీలు కావాలని స్కూల్ సిబ్బంది కోరారు. ఉర్దూ సెక్షన్‌కు మెట్లు లేని, వాటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు సుల్తాన్ మోద్దీన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఎస్ఐ సురేష్, ఎంఈవో బ్రహ్మం నాయక్, వీఆర్వో చక్రధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సీపీ నగర్ ఉర్దూ స్కూల్‌లో హెచ్‌ఎం చిన్ని ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్ 2.0 ప్రొగ్రామ్ కు ముఖ్య అతిథిగా తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, మైనార్టీ నాయకులు జాకీర్ హుసేన్, ఇదాయత్ ఆలీఖాన్, మాజీ టీడీపీ టౌన్ ప్రసిడెంట్ సయ్యద్, జనసేన అద్యక్షులు షాలు బాష పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో ఆఫీసు సమీపం లో ప్రాథమిక పాఠశాల లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని తేదేపా సీనియర్ నాయకులు అమీర్ హం జా, సర్పంచ్ జైపాల్, స్కూల్ కమిటీ చైర్మన్ నాగార్జునలు కార్యక్రమా న్ని నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం, క్రమ శిక్షణ, విద్యాక్రీడా గురించి పిల్లలకు, తల్లిదండ్రులకు వివరించారు. హెచ్‌ఎం నీలకంటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యంతో త్రాగునీటి సమస్య

**జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించిన గ్రామస్తులు**

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని కృష్ణారావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు గురువారం జాతీయ రహదారి పైకి వచ్చి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ నుండి అమరావతి వెళ్తున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా త్రాగునీటి సరఫరా అయ్యే పైపులు పగిలిపోయాయని పది రోజులుగా నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలిసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే నీటికోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని అందుకే రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్


బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చేశారు. పగిలిన పైప్ లైన్ మరమ్మత్తుల పనులు తక్షణమే పూర్తి చేసి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. సంఘటన స్థలానికి ఎమ్మార్వో సుభద్రమ్మ, ఎస్సై సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్ రెడ్డి,ఏఈ సువ్వచ్చల, చేరుకొని సమస్యను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతానికి ప్రత్యా మ్నాయం చెబుతామని త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లో..


తల్లులకు పాదాభివందనం చేస్తున్న విద్యార్థులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** పిల్లలభవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని బర్డ్స్ డైరెక్టర్ రెవ. పాల్‌రాజారావు, విశ్రాంత జిల్లా అటవీశాఖాధికారి చాణిక్య రాజులు తెలియజేసారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో గల బర్డ్స్ విద్యాసంస్థలలో హెచ్ఎంసింధూరఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల మెగా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులకు ఆహ్లాదకర వాతావరణంలో వివిద రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసారు. మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు జీవయ్య, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గురు రాఘవేంద్ర హై స్కూల్, చైతన్య భారతి హై స్కూల్, బ్రిలియంట్ హైస్కూల్ రామ సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ,ఎంపిటీసీ వెంకటరాముడు,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ షంషీర్, దేవదానం,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంబంధాలు బాగుంటే పిల్లల భవిష్యత్తు

**మిడుతూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నిపాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిమ్మయ్య ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో విజయలక్ష్మి ఆధ్వర్యంలోఆత్మీయ సమావేశంజరిగింది. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యేగిత్త జయసూర్య పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ఆదర్శ పాఠశాలలో హాజరైె పిల్లలు ప్రిన్సిపల్ బిటీ.శ్రీదేవి ఆత్మీయ సమావే శానికి ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆహ్వానం పలికార. అనంతరం ఆదర్శ పాఠశాలలోసాంస్కృతికకార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయులకు తల్లిదండ్రులకుపరిచ యాలు బాగుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అందుకే తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్నా పాఠశాలకు వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు అని అడిగితే మీ పిల్లలు లోటుపాట్లు తెలియజేస్తారనీ అప్పుడే మీ పిల్లలు గురించి తెలుసుకుని ఇంటి వద్ద ఎలా చదివించాలిఅర్థం అవుతుంది. అప్పుడే పిల్లలు బాగుపడతారని ఆయన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

అన్నారు. గురువును పూజిస్తే దేవుడిని పూజించి నట్లేనని ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు గౌరవంతో ఉండాలని అప్పుడే పిల్లలకు చదువు బాగుంటుంది అని మంచి నడవడిక వస్తుందని ఆయన అన్నారు. పిల్లలకు భోజనాలు ప్రత్యేకంగా వడ్డించి వంటకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కాత రమేష్ రెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్ విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి ఎంపీడీవో దశరథ రామయ్య ఎంఆర్ఓ శ్రీనివాసులు ఎంఈఓ పైజునిషా,ఏవో పీరు నాయక్ ,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని స్థానిక జర్నలిస్టు కాలనీ లోని సద్గురు సాయినాథ దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యం లో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జామున అభిషేకం చేపట్టారు. అనంతరం భక్తులు స్వామివారిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. స్వామివారికి హారతి ఇచ్చి భక్తులకు సౌకర్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీధర్ శర్మ, గోపీనాథ్ నాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్ 2.0



**పాములపాడు,మేజర్ న్యూస్ :** ఘనంగా మెగాపేరెంట్-టీచర్ మీట్ 2.0 జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, మండలంలోని జూనియర్ ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ మోడల్ మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై సురేష్ బాబు, ప్రిన్సిపల్ నాగ రవీంద్ర నాయకులు తిమ్మారెడ్డి, మధు కృష్ణ, హుస్సేన్‌బాషా పేరెంట్స్ కమిటీ సభ్యుడు వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యా వ్యవస్థను మరింత బలపర్చే దిశగా ఒక పెద్ద అడుగుగా భావించవచ్చన్నారు. డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అంశాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పదవ తరగతిలో టాప్ మార్కులు సంపాదించిన విద్యార్థులకు సన్మానం చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత తరగతులు యథావిధిగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట.. పేరెంట్స్ సమావేశం




**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకత పెంచేందుకు వారి భవిష్యత్ కు బంగారు బాట వేసేందుకు గాను సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పెరెంట్స్, టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఉన్నత పాఠశాల యందు మెగా పెరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఎవృత్తి చేపట్టినా వారిని తీర్చి దిద్దేది మాత్రం ఉపాధ్యాయులే నని విద్యద్వారనే సామాజిక మార్పు సాధ్యం అవుతుందన్నారు. మన సీఎం దేశంలోనే మన రాష్ట్రం విద్యలో ఉన్నత స్థానంలో ఉండేలా విజనరి ఆలోచనలతో విద్యావ్యవస్థను తీర్చి దిద్దుతున్నారని అన్నారు. విద్యార్థులకు డొక్క సీతమ్మ పేరుమీద మధ్యహ్నాభోజనం, సర్వేపల్లి రాధకృష్ణ పేరు మీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందన్నారు. పాఠశాలకు వెలుతున్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం కింద రూ. 13వేలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే డీఎల్డీవో బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో మణిమంజరి, డాక్టర్ రంగారవళి, సర్పంచ్ హైమావతి, సతీశ్, ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** గురువారంనాడు విద్యాశాఖ అధికారులు నిర్వహించిన మెగా పేరెంట్స్ , టీచర్స్ సమావేశానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరయ్యారు. పట్టణంలోని జెడ్‌పి హైస్కూల్ లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వార బిడ్డల చదువులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల ద్వార స్కూల్ తెరిచిన రోజు స్కూల్ బ్యాగ్ పుస్తకాలను అందించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. జెడ్‌పి హైస్కూల్‌లో కావలసిన సదుపాయాల గురించి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాన్ని బి.సి ఇందిరమ్మ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు.


బి.సి ఇందిరమ్మతో ఉపాధ్యాయ బృందం

# ఎమ్మెల్యే.. నోరు అదుపులో పెట్టుకో!

- ఐదేళ్ళు మాజీ ఎమ్మెల్యే గాడిదలు కాశాడా? అన్నావ్
- మెడికల్ కాలేజీ, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఇంటి స్థలాలు, రోడ్లు, టిడ్కో ఇళ్ళు వంటివి ఎన్నో చేశాను
- 13 నెలలయ్యింది.. మరి ఆదోనికి నువ్వేమి చేశావ్?
- ఇన్నాళ్లు ఆ గాడిదలకు పళ్ళు తోముతున్నావా?
- ఎమ్మెల్యే పార్థసారథిపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలోఉండిస్థాయి దిగజారి మాట్లాడుతావా? కొంచెం నోరు అదుపులో పెట్టుకో..'అంటూ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిపై మాజీఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. గురువారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మొన్న ఎస్ఎస్ ట్యాంక్ పరిశీలనకు వెళ్లిన సందర్భంలో తనపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా స్పందించారు. మొన్న చెరువును పరిశీలించడానికి వెళ్లిన ఎమ్మెల్యే.. మాజీ ఎమ్మెల్యే అయిదేళ్లు గాడిదలు కాశాడా? అంటూ నన్ను ఉద్దేశించి మాట్లాడావు. మరి నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి

13 నెలలు అయ్యింది. ఇన్నాళ్లు ఆ గాడిదలకు పళ్ళు ఏమైనా తోముతున్నావా? అంటూ ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ఎమ్మెల్యే బాధ్యతలేని తీరు వల్ల ఒక ధణాపురం ఎస్సీ సర్పంచ్ చంద్రశేఖర్ పట్ల ఆయన ఎలా ప్రవర్తించాడో ప్రజలందరికీ తెలుసు అన్నారు. పైగా నువ్వు చేసిన తప్పుని కప్పి పుచ్చుకోవడానికి వైసీపీ పార్టీ కుట్ర చేసిందంటూ నిందలు వేయడం తగదన్నారు. తాను ఎమ్మెల్యేగా.. ఆదోనికి మెడికల్ కాలేజ్, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, పేదలకు ఇంటి స్థలాలు, రోడ్లు, టిడ్కో ఇళ్ళు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సాయిప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మరి ఏడాది అయ్యింది ఎమ్మెల్యేగా ఆదోనికి నువ్వేమి చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో నేను పంపిన లెటర్లు వలన కొన్ని పనులయినా జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఆదోనికి ఇప్పటి ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని విమర్శించారు. తన హయాంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా పలుమార్లు ఎస్ఎస్ ట్యాంకుకు మరమ్మతులతో ముందస్తు చర్యలు చేపట్టిన సంగతిని ఆయన గుర్తు చేశారు. మరి ఎమ్మెల్యేగా నువ్వు చెరువును ఏనాడైనా పట్టించుకున్నావా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు తాను చెరువుకు రూ. కోటి నిధులు వెచ్చించి తాత్కాలిక పనులు చేపట్టామని, ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి నిర్మాణ పనులు చేపట్టాలని భావించామన్నారు. అయితే అధికారం మీకు వచ్చింది. ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. ఎమ్మెల్యేగా ఎస్ఎస్ ట్యాంక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించుకోవలసిన బాధ్యత నీకు లేదా? అని చురకలు అంటించాడు. నీకు చేతనైతే నిధులు తీసుకొచ్చి ఎస్ఎస్ ట్యాంకును త్వరితగతిన పూర్తి చెయ్యాలేతప్పా, ఇలా ఎదుటి వారి మీద బురద జల్లడం ఎమ్మెల్యే మానుకోవాలని హితవు పలికారు. ఇకనైనా ఆదోని అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టిసారించాలని సూచించారు. వైసీపీ నాయకులపై కేసులు పెట్టినా, భయభ్రాంతులకు గురిచేసినా భయపడడానికి ఇక్కడ ఎవ్వరూ లేరని, తనపై, వైసీపీ పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

సూర్య www.suryaa.com



# వైభవంగా శ్రీశైల గిరిప్రదక్షిణ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** పౌర్ణమి ఘడియలు ఉండడం తో శ్రీశైల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని గురువారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.ముందుగా శ్రీస్వామి అమ్మవార్ల మహా మంగళ హారతుల అనం తరం ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించారు.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగా ధరమండపం,అంకాళమ్మ ఆలయం, నందిమండప ం, గంగాసదనం మీదుగా బయలువీరభద్రస్వామి ఆ లయం వద్దకు చేరుకోనిబయలు వీరభద్రస్వామి ఆల యం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వల యరహదారిపైకి చేరుకుంటుంది.అక్కడి నుండి సారంగధర మఠం మీదుగాసాగి హేమారెడ్డి మల్ల మ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది.హేమా రెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్దిని, రు ద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలో కి చేరుకుంటుంది.రుద్రవనం నుంచి నందిమండప ం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుం ది.శ్రీశైల క్షేత్రములోని ప్రాచీనమఠాలను,ఆలయాల ను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభా వా లను మరింతగా పెంపొందింపజేయాలని, అదే వి ధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భా గంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగు తోంది.గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రద క్షిణానంతరంశ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడుతోంది.

# ఘనంగా గురుపూజ మహోత్సవం

### – సాయిబాబా దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం



సాయినాధునికి పాలాభిషేకం చేస్తున్న పూజారులు



ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు





నామస్మరణ జపిస్తున్న భక్తులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆషాడ శుద్ధ పౌర్ణమి గురువారం గురుపౌర్ణమి సందర్భంగా కర్నూలు నగరంలో వెలసిన ఆయా సాయిబాబా దేవాలయాల్లో గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఓంసాయి శ్రీసాయి జయ జయ సాయి అంటూ భక్తులు సాయి నామస్మరణ వల్లిస్తూ భక్షపారవశ్యంలో మునిగిపోయారు. దక్షిణ షిరిడిగా పేరుగాంచిన కర్నూలులోని షిరిడి సాయిబాబా దేవాలయంలో అత్యంత వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ పెద్దలు నిర్వహించారు. సాయినాథునికి అఖండ నామసప్తహాం, స్వామి వారికి మహాభిషేకం, ధునిపూజ, పాలాభిషేకం, సాయి సత్యవ్రతం, అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం ఆలయ ఆవరణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం, పల్లకి సేవ, కోలాటం వంటి సాంస్తి సాయి భజన కార్యక్రమం స్వామి వారి మేళతాళాలతో రథోత్సవ కార్యక్రమం, గంగా హారతి, మంగళారతి కార్యక్రమాలు చేపట్టారు. రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అడుగడుగునా సాయినాథునికి బ్రహ్మరథం పట్టారు. సకాలంలో వర్షాలు కురిపించి పంట పొలాలు పండించి పాడిపంటలతో రాష్ట్రం అలాగే దేశం సుభిక్షంగా ఉండాలని వేదపండితులు వేదమంత్రాలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇంటిల్లిపాది కుటుంబాలను చల్లగా చూడాలని గురువుల పట్ల విద్యార్థులు వినయ విధేయత కలిగి విద్యాబుద్ధులతో ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులు, భక్తులు సాయినాథునికి వేడుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ఆయా సాయిబాబా ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సౌభాగ్యమానంగా రూపుదిద్దుకున్నాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలో నిలుచుని సాయినాధుడిని దర్శించుకున్నారు. ఆలయాల దగ్గర రద్దీని అదుపు చేసేందుకు పోలీస్ శాఖ వారు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని ఆయా కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు పాఠాలు బోధించే తమ గురువులను పూలమాలలు వేసి శాలువాలు కప్పి పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు.

# లోకానికి జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాస మహర్షి

### – వ్యాస జన్మతిథి గురుపూర్ణిమ
### – శ్రద్ధ సబూరిని అందించిన గురువు సాయిబాబా
### – బాబా ఆలయాలను దర్శించుకున్న భక్తులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**గురువు సాన్నిథ్యంతో శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుందని.. గురువు అందించే జ్ఞానంతో తన నిజ స్వరూపం వైపు మానవుడు అడుగులు వేస్తూ ముందుకు సాగుతాడు. మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైందని యోగశాస్త్రం ప్రకారం సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికి గురువు అని శాస్త్రం చెబుతుంది. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం. గురువు చెప్పిన పనిని శిష్యుడు చేయాలి కాని నేటి తరంలో శిష్యులకు స్వాతంత్ర్యం ఎక్కువైంది. వేదకాలంలో గురువులు శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకొనేవారు. విద్యాభ్యాసం పపూర్తయినంత వరకు శిష్యుడు గురువు సంరక్షణలో ఉండేవాడు. గురువులను గౌరవించి ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో రాణిస్తూ జ్ఞానాన్ని పొందేవాడు. లోకానికి జ్ఞానాన్ని అందించిన గురువు శ్రీ వ్యాసభగవానుడు. ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురుపౌర్ణమిగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మాములు రోజులలో కన్నా గురు పౌర్ణమి నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా లభిస్తాయి. అందుకు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారు. గురువారం గురుపౌర్ణమి రావడంతో సాయిబాబా ఆలయాల్లో భక్తులు కలియుగ గురువైన బాబాను దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. పట్టణంలోని నాగులకుంట రోడ్డులో వెలసిన శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో బాబాకు తెల్లవారుజామున శేజ్ హారతితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బొమ్మలసత్రంలోని శ్రీషిరిడీ ఆలయ నమూనాతో నిర్మించిన సాయిబాబా ఆలయంలో కూడా వేద పండితులు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించగా, శ్రీజంబులా పరమేశ్వరీ ఆలయం వద్ద ఉన్న శ్రీషిరిడీ ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజల్లో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురుపూజోత్సవం సందర్భంగా గురువుల ఆశీర్వాదంను జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు, సీనియర్ నాయకులు మేడా మురళీధర్, సుధకర్, బాలముని, గురుబ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాబా ఆలయం వద్ద చిన్నారులు, పెద్దలు భక్తితో కూడిన కోలాట నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుతీరి బాబాను దర్శించుకోగా నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



బొమ్మలసత్రం శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో పూజలందుకుంటున్న సాయిబాబా



సాయిబాబా చిత్రపటానికి పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు



సాయిబాబాకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

# రాష్ట్రమంతా సుభీక్షంగా ఉండాలి

### – మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి



బాబాకు పూజలు చేస్తున్న మంత్రి బి.సి

**అవుకుమేజర్,న్యూస్:** రాష్ట్రమంతా సుఖశాంతులతో అభివృద్ధితో సుభిక్షం గా ఉండాలని సాయిబాబాను వేడుకున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం గురుపౌర్ణమి సందర్భంగా అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో శ్రీ శిరిడీసా యిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అవుకు గ్రామానికి చెందిన మదర్ మోడల్ పాఠశాల విద్యార్థుల కోలాట కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థునులను అభినందించారు. అనంతరం గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామ పెద్దలు బాబా వారి ఫోటో దుశాల్వ తీర్థ ప్రసాదాలతో సత్కరించారు. అవుకు మండల తెలుగు దేశం అద్యక్షుడు ఐ.వి ఉగ్రసేనా రెడ్డి, పక్కీరా గౌడ్, మోహన్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, భాస్కర్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో గురుపౌర్ణమి వేడుకలు

### – మృతిక సంగ్రహణ మహోత్సవం
### – తులసి వనంలో పీఠాధిపతి ప్రత్యేక పూజలు
### – శ్రీ మఠంలో పోటెత్తిన భక్తులు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాల యం రాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. మఠం పీఠాధిపతి మృతిక సంగ్రహణ కార్యక్రమంలోభాగంగా, మంత్రోత్చరణ, మంగళవా యిద్యాలతో ఊరేగింపుగా తులసి వనాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసివనం నుంచి పవిత్రంగా సేకరించిన మృతికను బంగారు పల్లకీలో ఉంచి వేదమంత్రోత్చరణ, మంగళవాయిద్యాల మధ్య భజనలు చేస్తూ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రస్వామి బృందావనం వద్ద మఠం పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసి మహామంగ ళహారతి వంటి పూజలు చేపట్టారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో మఠం ప్రాంగణంలో భక్తులు పోటెత్తారు. అనంతరం మఠం పీఠాధిపతి భక్తులకు హనుమంత్రా అక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ శ్రీనివాస రావు, ఐపి నరసింహాస్వామి, వ్యాసరాజచార్, అనంతస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్కువ సమయంలో అధిక లాభాలు ఇస్తామని ప్రలోభ పెట్టే మోసగాళ్లు, ప్రత్యేకంగా టెలిగ్రామ్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలను టార్గెట్ చేస్తున్నారని పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్